సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 12 । ఫిబ్రవరి । 2023



విదేశీ సిగరెట్ల స్వాధీనం
విశాఖ రైల్వేస్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయం వద్ద విదేశీ సిగరెట్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 8లో



హెచ్‌పీసీఎల్ వితరణ
నగర పోలీస్ శాఖకు రూ.84 లక్షల విలువ గల వాహనాలు, సామగ్రిని హెచ్‌పీసీఎల్ వితరణ చేసింది. 8లో



ఉత్సాహంగా ఎస్పీఎల్
'సాక్షి' ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రాంతీయ పోటీలు శనివారం ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో ప్రారంభమయ్యాయి. 8లో

న్యూస్‌రీల్

ఏఎంసీలో మరో 25 పీజీ సీట్లకు అనుమతి

మహారాణిపేట : ఆంధ్ర వైద్య కళాశాలలో మరో 25 పోస్టు గ్రాడ్యుయేట్ సీట్ల(పీజీ)కు అనుమతి లభించింది. ఈనెల 5న 15 పీజీ సీట్లకు అనుమతి వచ్చింది. మొత్తంగా 41 సీట్లకు అనుమతి లభించినట్లు ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ సీట్లకు ప్రవేశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఎంసీలో 38 వైద్య విభాగాల్లో 237 సీట్లు ఉన్నాయి. తాజాగా ప్రతిపాదించిన 131 సీట్లు కలిపితే ఈ సంఖ్య 368కి చేరుతుంది. రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్ తదితర విభాగాల్లో 15 సీట్లను అనుమతి రాగా, తాజాగా మైక్రోబయాలజీ, ఈఎన్‌టీ, రేడియోథెరపీ, ఆప్తమాలజీ తదితర విభాగాల్లో 25 సీట్లకు అనుమతులు వచ్చాయి.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి సురేష్‌రెడ్డి



న్యాయమూర్తికి స్వామి ప్రసాదం అందజేస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామి ప్రసాదాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ కనకరాజు అందజేశారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

కొమ్మాది: జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం 9వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. 4 మిగులు సీట్లకోసం రెండు కేంద్రాల్లో నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు 1094 మంది రిజిస్టర్ చేసుకోగా 558 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ సంజయ్ తెలిపారు.

ఫార్మేటివ్ ఓఎంఆర్‌లు అందజేయాలి

విశాఖ విద్య: ఫార్మేటివ్ పరీక్షల ఓఎంఆర్ పత్రాలను సోమవారం నాటికి అందజేయాలని డీఈవో ఎల్.చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. మూల్యాంకనం పూర్తి చేసిన ఓఎంఆర్ పత్రాలను స్కానింగ్ చేసేందుకు చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని అన్ని పాఠశాలల నుంచి ఓఎంఆర్ పత్రాలను అందజేయాలన్నారు.

ఫిజియోథెరపీలో మృదులకు ఫస్ట్ ర్యాంక్



మృదుల

పీఎంపాలెం: డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన ఫిజియోథెరపీ పరీక్షల ఫలితాల్లో పీఎంపాలేనికి చెందిన కె.మృదుల రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. స్థానిక చర్చిలో ఆమె తండ్రి రాజు ఫాదర్‌గా పని చేస్తున్నారు. విజయగరంలో ఆమె నాలుగేళ్ల ఫిజియోథెరపీ కోర్సును అభ్యసించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారంతో ఈ ర్యాంకు సాధించినట్టు తెలిపింది. లవ్, కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఆమెను అభినందించారు.

నైతిక, పర్యావరణ పరీక్షలకు ఏర్పాట్లు

విశాఖ విద్య: ఈ నెల 15న నైతికత, మానవతా విలువలు, 17న పర్యావరణ విద్య పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఆర్.సత్యనారాయణ తెలిపారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు రాసేందుకు ఫీజు చెల్లించిన రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

నచ్చిన వారికే అప్పగింతలు!

- అన్ని పనులూ విజయనగరం కాంట్రాక్టర్‌కే..
- ఈఈ హోదాలో ఓ డీఈ నిర్వాకం
- సింగిల్ కాంట్రాక్టర్‌కే పనులప్పగించిన వైనం



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో అప్పగింతలు కొనసాగుతున్నాయి. కొంతమంది ఇంజినీర్లు తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జీ-20తో పాటు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రధానంగా రోడ్డు మార్కింగ్స్, స్టడ్స్, సైన్ బోర్డు ఏర్పాటుకు సంబంధించి నాలుగు టెండర్లు పిలిచారు. ఈ నాలుగూ విజయనగరానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించడం విమర్శలపాలవుతోంది. ఈ వ్యవహారంలో డీఈగా ఉంటూ ఇన్‌చార్జిగా ఈఈగా వ్యవహరిస్తున్న ఓ ఇంజినీరు పాత్రపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నాలుగేళ్లుగా ఇక్కడే తిష్టవేసిన ఆ ఇంజినీర్.. ఆయన హయాంలో చేపట్టిన ఈ పనులన్నింటినీ ఆ కాంట్రాక్టర్‌కే మెజార్టీగా అప్పగించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. కేవలం ఆ కాంట్రాక్టర్‌కే పనులు దక్కేలా నిబంధనలను రూపొందించడంతో పాటు పోటీలో ఉన్న ఇతర కాంట్రాక్టర్లను అర్హత లేదనే సాకుతో టెండర్ నుంచి తప్పించారని తెలుస్తోంది. అర్హత సాధించిన ఒకే కంపెనీ అయినప్పటికీ.. పనులన్నీ అప్పగించడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇదే విభాగంలో గతంలో ఏసీబీకి పట్టుబడిన ఎస్ఈ వ్యవహారం కూడా విమర్శలపాలవుతోంది. ఇన్‌చార్జి ఈఈ హయాంలో చేపట్టిన పనులన్నీ ఏయే కాంట్రాక్టర్లకు దక్కాయనే వివరాలను గమనిస్తే అసలు వ్యవహారం ఇట్టే అర్థమవుతుంది.

నిబంధనల పేరుతో..

దాదాపు రూ.1.50 కోట్ల విలువ చేసే ఈ పనులన్నింటినీ నాలుగు భాగాలుగా విడదీసి.. ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించడం అనుమానాలను రేకెత్తిస్తోంది. జీవీఎంసీ పరిధిలో రూ.50 లక్షల లోపు విలువ చేసే పనులకు పెద్దగా నిబంధనలేమీ లేకుండానే అప్పగించే పద్ధతి నడుస్తోంది. ఇందుకు భిన్నంగా కేవలం ఒకే కాంట్రాక్టర్‌కే పనులు వచ్చేలా నిబంధనలను రూపొందించారన్న ఆరోపణలున్నాయి. అంతేకాకుండా పెట్టిన నిబంధనలకు సంబంధించిన పత్రాలు టెండర్ దక్కిన తర్వాత సమర్పించే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ అర్హత లేదనే సాకుతో మిగిలిన కాంట్రాక్టర్లను టెండర్ నుంచి తొలగించినట్టు తెలుస్తోంది. మిలాన్‌తో పాటు ఐఎఫ్ఆర్ సమయంలోనూ ఇదే కాంట్రాక్టర్‌కే పనులు అప్పగించినట్టు సమాచారం. గతంలో ఎన్నడూ లేని నిబంధనలను నాణ్యత పేరుతో తెరమీదకు తెచ్చి విజయనగరం కాంట్రాక్టర్‌కే పనులన్నీ వచ్చేలా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీర్ఘకాలంగా ఇక్కడే తిష్టవేసిన ఇంజినీర్ వ్యవహారంపై జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అర్హతలు లేవనే తొలగింపు

పనుల్లో నాణ్యత పాటించాలనే కారణంగా 3ఎం స్టడ్స్ మ్యానుఫ్యాక్చరర్స్ లేదా ఆ స్థాయిలో ఉన్న కంపెనీ తయారు చేసిన స్టడ్స్‌ను వినియోగించాలనే నిబంధన విధించాం. ఇందులో అనేక డూప్లికేట్స్ వచ్చాయి. అందుకే ఈ నిబంధనలు పెట్టాం. అర్హత లేని కంపెనీలను టెండర్ నుంచి తప్పించాం. ఇందులో ఏ ఒక్క కాంట్రాక్టర్‌కే లబ్ధి చేకూర్చాలనే ఆలోచన లేదు. పనులన్నీ టెండర్ ప్రక్రియ ద్వారానే అప్పగించాం.

– ఎం.శ్రీనివాసరావు, ఈఈ

• అద్దంలా.. రుషికొండ







ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండ బీచ్ పరిశుభ్రంగా కనిపిస్తూ.. పర్యాటకులకు ఆహ్లాదం పంచుతోంది. ఒక వైపు నీలి కడలి అందాలు.. మరో వైపు ఇసుక తిన్నెలు మైమరపిస్తున్నాయి. తీరం మొత్తం క్లీన్‌గా ఉండటంతో.. పర్యాటకులు కుటుంబాలతో కలసి ఇక్కడ సేద తీరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

- కొమ్మాది

ప్రజలకు సత్వర న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి
- మెగా లోక్ అదాలత్‌లో 21,578 కేసుల రాజీ



జాతీయ లోక్ అదాలత్‌లో ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి

విశాఖ లీగల్: ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి అన్నారు. విశాఖ జిల్లా కోర్టు ఆవరణలోని జాతీయ లోక్ అదాలత్ భవనంలో శనివారం మెగా లోక్ అదాలత్‌ను ప్రధాన న్యాయమూర్తి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు మెరుగైన సేవలందించి వివాద రహితమైన తీర్పులు అందించడమే తమ లక్ష్యం అన్నారు. కేసుల పరిష్కారానికి 39 బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని కోర్టుల్లో ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు జరిగాయని చెప్పారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగే ఈ అదాలత్‌లతో మంచి ఫలితాలు వస్తాయన్నారు. విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వైద్యుల రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, పూర్వ ప్రాథమిక కేసులు రాజీకి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగే మెగా అదాలత్‌తో కక్షిదారులు, అధికారులు, పోలీస్ శాఖకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేశారు. మంచినీరు, ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఇతర ప్రైవేటు రంగా కంపెనీలు పాల్గొన్నాయి. ఈ మెగా లోక్ అదాలత్‌లో శనివారం రాత్రి వరకు 21,578 కేసుల రాజీ అయ్యాయి. బాధితులకు రూ.20కోట్లకు పైగా పరిహారం అందించారు. జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులి కృష్ణ పాల్గొన్నారు.

స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడు సదాశివరావు



సమావేశంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్

ఎంవీపీకాలనీ: స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడిగా డాక్టర్ సదాశివరావు నిలిచారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ అన్నారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన ప్రజా వైద్యుడు డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఏయూలోని హిందీ భవన్ వేదికగా జరిగిన శనివారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా వైద్యానికే సదాశివరావు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సమాజం పట్ల, ప్రజల పట్ల బాధ్యత కలిగిన సదాశివరావు వంటి వ్యక్తులు రాజకీయాల్లో రాణించకపోవడం ప్రజలకే నష్టమన్నారు. తాత్కాలిక తాయిలాలకు ఓటర్లు ఆశపడటం దేశంలో పరిపాటి అయిపోయిందన్నారు. దీర్ఘకాలంలో ప్రజలు వారికి ఏమీ కావాలో ఆలోచించే ధోరణి కొరవడుతోందన్నారు. సమాజ అభివృద్ధికి ఇది మంచిది కాదన్నారు. ఈ సంస్కృతిని రూపుమాపాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రెహమాన్, ఏఎస్‌యూ మాజీ వీసీ ఆచార్య బాలమోహన్‌దాస్ పాల్గొన్నారు.

భువనగిరిలో మల్కాపురం వాసి మృతి

వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన



రైల్వే ట్రాక్ పక్కన అప్పారావు మృతదేహం (ఇన్‌సెట్) అప్పారావు (ఫైల్)

మల్కాపురం: ఓ వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్న మల్కాపురం వాసి తెలంగాణ రాష్ట్రం భువనగిరి దాటిన తర్వాత రైల్వే ట్రాక్ పక్కన మృతదేహమై కనిపించాడు. రైలు ఢీ కొనడం వల్ల మృతి చెందాడా లేదా రైలు నుంచి ప్రమాదవశాత్తూ పడి మృతి చెందాడా అన్న విషయం తెలియాల్సి ఉంది. 61వ వార్డు మల్కాపురం పల్లివీధి ప్రాంతానికి చెందిన నీలాపు అప్పారావు(35) అలియాస్ గురునాథ్ రెడ్డి హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి భార్య కావ్య, పాప ఉంది. ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రాంతంలో ఐటీఐ పూర్తి చేశాడు. అక్కడ పరిచయం అయిన మిత్రుడు మూడు రోజుల కిందట గురునాథ్‌రెడ్డికి ఫోన్ చేశాడు. తన ఇంట్లో జరిగే వివాహానికి హాజరు కావాలని కోరాడు. దీంతో గురునాథ్‌రెడ్డి ఆ వివాహానికి వెళ్లి శనివారం ఉదయం తిరుగు ప్రయాణం అయ్యాడు. కాగా.. భువనగిరి దాటిన తర్వాత రైల్వే ట్రాక్ పక్కన అతని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతని వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు వివరాలు అందించారు. గురునాథ్ పుట్టుకతోనే మూగ, చెవిటి. అతని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతని బంధువులు శనివారం రాత్రి భువనగిరికి బయలుదేరారు.

ఉలిక్కిపడ్డ 'ఉక్కు' నగరం

- విశాఖ ఉక్కులో భారీ పేలుడు
- తొమ్మిది మందికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులు

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-2 విభాగంలో శనివారం చోటుచేసుకున్న భారీ పేలుడుతో విశాఖ నగరం ఉలిక్కిపడింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడ్డారన్న విషయం తెలుసుకున్న ఉక్కు కుటుంబాలు కలవరానికి గురయ్యాయి. తమ వారికి ఏమి జరిగిందోనని ఆందోళనతో ప్లాంట్‌కు చేరుకున్నారు. క్షతగాత్రులను అప్పటికే నగరంలోని సెవెన్‌హిల్స్ ఆస్పత్రికి తరలించారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రికి వెళ్లారు. తమ వారిని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదంలో కాంట్రాక్ట్ కార్మికులు శ్రీను, పోతయ్య, డీజీఎం థాయ్‌వాలా తీవ్రంగా గాయపడగా.. మిగతా ఆరుగురు స్వల్పగాయాలతో చికిత్స పొందుతున్నారు. పేలుడు సమాచారం అందుకున్న సీఐఎస్ఎఫ్ ఫైర్ విభాగం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. విభాగం అధికారులు, ప్లాంట్ ఉన్నతాధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి సంఘటన చోటుచేసుకున్న పరిస్థితిపై సమాచారం సేకరించారు.

గ్రీన్‌చానల్ ద్వారా బాధితుల తరలింపు

స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పోలీసులు గ్రీన్‌చానల్ ద్వారా నగరంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న డీసీపీ-2 ఆనంద రెడ్డి, సౌత్ ఏసీపీ టి.త్రినాథ్, స్టీల్‌ప్లాంట్ సీఐ వి.శ్రీనివాసరావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల పరిస్థితిని తెలుసుకున్నారు. వెంటనే వారిని ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం నగరంలోని ఆస్పత్రికి తరలించాలని వైద్యులు చేసిన సూచన మేరకు వివిధ అంబులెన్స్‌ల్లో పంపడానికి నిర్ణయించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నగరంలోని ట్రాఫిక్ సిబ్బందిని అలెర్ట్ చేసి గ్రీన్‌చానల్ ద్వారా ఆసుపత్రికి వేగంగా చేరేలా చర్యలు తీసుకున్నారు.

అవసరమైతే ముంబై తరలిస్తాం..

- మంత్రి అమర్‌నాథ్ వెల్లడి
- క్షతగాత్రులకు పరామర్శ



సెవెన్ హిల్స్ ఆస్పత్రి వద్ద మంత్రి అమర్‌నాథ్

తాటిచెట్లపాలెం : సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరామర్శించారు. రోగుల వద్దకు వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రోగుల పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని, ఇద్దరు, ముగ్గురికి 50 నుండి 60 శాతం, మిగిలిన వారికి 20 నుండి 25 శాతం గాయాలయ్యాయని తెలిపారు. వైద్య సహాయం విషయంలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా చూడాలని ప్లాంట్ అధికారులకు మంత్రి ఆదేశించారు. అవసరమైతే మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ఎయిర్ అంబులెన్స్ ద్వారా ముంబై తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ మేరకు ముంబైలో సంబంధిత వైద్యులతో కూడా మాట్లాడినట్లు మంత్రి తెలిపారు. ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించనున్నామన్నారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడేదిలేదని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలను మంత్రి కలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

నూతన దంపతులకు ఆశీర్వచనం



ఎంపీ ఎంవీవీతో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మాటామంతీ

తాటిచెట్లపాలెం: వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నేత, పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి శనివారం విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసానికి విచ్చేశారు. ఎంవీవీ దంపతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, నాగజ్యోతి దంపతుల కుమారుడు శరత్ చౌదరి-జ్ఞానితల వివాహం బెంగళూరులో, రిసెప్షన్ విశాఖపట్నంలో జరిగిన సంగతి తెలిసిందే. అనివార్య కారణాల వల్ల ఎంపీ విజయసాయిరెడ్డి ఈ రెండు కార్యక్రమాలకు హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో శనివారం లాసన్స్‌బేకాలనీలోని ఎంవీవీ నివాసానికి వెళ్లారు. నూతన దంపతులు అందుబాటులో లేకపోవడంతో.. వీడియో కాల్ ద్వారా వారికి విజయసాయిరెడ్డి తన ఆశీర్వచనాలు అందజేశారు.

రూ.38.90 లక్షల విదేశీ సిగరెట్ల స్వాధీనం

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున విదేశీ సిగరెట్లను శుక్రవారం కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 38.90 లక్షల ఉంటుందని అధికారులు తెలిపారు. వివరాలివీ.. ఖుర్దారోడ్ నుంచి వచ్చిన అమరావతి, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లలో కొన్ని బాక్సులు(కార్టూన్స్) విశాఖ చేరుకున్నాయి. కస్టమ్స్ వర్గాలకు అందిన సమాచారం ప్రకారం అధికారులు రైల్వే పార్సిల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ బాక్సుల్లో సుమారు 3.89 లక్షల వివిధ బ్రాండ్లు గల విదేశీ సిగరెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై పార్సిల్ కార్యాలయం అధికారులను కస్టమ్స్ సిబ్బంది వివరణ కోరారు. ఈ పార్సిళ్లను తీసుకునేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని వారు తెలిపారు. దీంతో ఈ మొత్తం సిగరెట్లను శనివారంసీజ్ చేశారు. వీటి విలువ సుమారు 38.90 లక్షలు ఉంటుందని.. ఈ సిగరెట్లు మయన్మార్‌కు చెందినవిగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

నగర పోలీస్ శాఖకు హెచ్‌పీసీఎల్ వితరణ

అల్లిపురం: హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యతలో భాగంగా నగర పోలీస్ శాఖకు రూ.84 లక్షల విలువ గల మహీంద్రా బొలెరో, మహీంద్రా మ్యాక్సీ ట్రక్, ఎల్ఈడీ డిజిటల్ వీడియో వాల్ ఎక్విప్‌మెంట్, యూవీ వాటర్ ప్లాంట్, టూ వీలర్ వితరణ చేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం వీటిని నగర సీపీ సీహెచ్ శ్రీకాంత్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీ ఇన్‌చార్జి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజ్ మాట్లాడుతూ పటిష్టమైన పోలీసు వ్యవస్థతోనే ప్రశాంత విశాఖ సాకారం అవుతోందన్నారు. నగర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసు శాఖకు తమ సంస్థ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. సీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా రూ.లక్షలు విలువైన వాహనాలు, వస్తువులు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలకు మరింత సమర్థంగా సేవలందించడానికి ఈ ఉపకరణాలు ఎంతగానే ఉపకరిస్తాయన్నారు. హెచ్‌పీసీఎల్ సీజీఎం కె.నగేష్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు భవిష్యత్‌లో సైతం ఇదే విధమైన సహకారం అందిస్తామని చెప్పారు.

ఉత్సాహం ఉరకలు.. జోరుగా పరుగులు

- ప్రారంభమైన 'సాక్షి' ప్రీమియర్ లీగ్ ప్రాంతీయ పోటీలు
- జూనియర్స్, సీనియర్స్ విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత


ఎంవీజీఆర్ కళాశాల, విజయనగరం


సాయిగణపతి పాలిటెక్నిక్, విశాఖపట్నం


శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల, తూర్పుగోదావరి


ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, శ్రీకాకుళం

విశాఖ స్పోర్ట్స్: 'సాక్షి' ప్రీమియర్ లీగ్(ఎస్పీఎల్) క్రికెట్ ప్రాంతీయ పోటీలు శనివారం ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన సీనియర్స్, జూనియర్స్ జట్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నాయి. 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు ఆదివారం సీనియర్స్ విభాగంలో ఎంవీజీఆర్ కళాశాల(విజయనగరం) జట్టుతో ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టు తలపడనుంది. జూనియర్స్ విభాగంలో సాయి గణపతి పాలిటెక్నిక్(గిడిజాల) జట్టుతో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల(పెద్దాపురం) జట్టు పోటీ పడనుంది.

ఐదు వికెట్ల తేడాతో..
సీనియర్స్ విభాగంలో జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ ఓడిన ఎస్ఎస్ఆర్ ఐటీ కళాశాల(శొంఠ్యాం) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. ఓపెనర్ సునీల్ 39 పరుగులు చేశాడు. ప్రతిగా ఎంవీజీఆర్ కళాశాల జట్టు(విజయనగరం) రెండు వికెట్లు కోల్పోయి 8.1 ఓవర్లలోనే విజయలక్ష్యాన్నందుకుంది. ఓపెనర్ రవికుమార్ 38 పరుగులతో నిలిచాడు.

హోరాహోరీ పోరులో..
జూనియర్స్ తొలి మ్యాచ్‌లో సాయి గణపతి పాలిటెక్నిక్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి ఆరు వికెట్లకు 84 పరుగులు చేసింది. నూకేష్(56) ఎనిమిది ఫోర్లతో అర్ధ సెంచరీ చేశాడు. సతీష్, గౌతమ్ రెండేసి వికెట్లు తీశారు. ప్రతిగా ఆర్‌కే జూనియర్ కళాశాల(పార్వతీపురం) జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 80 పరుగులే చేయగలిగింది. చిరంజీవి 33, సంజయ్ 23 పరుగులు చేశారు. తేజ, లోకేష్ చెరో వికెట్ తీశారు.

లక్ష్యసాధనలో..
జూనియర్స్ రెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(పలాస) ఐదు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. సాయికృష్ణ 45 పరుగులు చేశాడు. చరణ్‌సాయి రెండు, యశస్వి ఓ వికెట్ తీశారు. ప్రతిగా శ్రీ ప్రకాష్ కళాశాల(పెద్దాపురం) జట్టు ఏడు వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది. ఓపెనర్ సూర్య దిలీప్ 47 పరుగులు చేశాడు. వాసు, యుగంధర్ చెరో వికెట్ తీశారు.


అర్ధసెంచరీ చేసిన సాయి యశ్వంత్

అర్ధసెంచరీ తేడాతో..
సీనియర్స్ విభాగం రెండో మ్యాచ్‌లో టాస్ ఓడిన ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టు నాలుగు వికెట్లకు 121 పరుగులు చేసింది. సాయి యశ్వంత్(60) ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో అర్ధ సెంచరీ చేయగా షరోన్ 45 పరుగులు చేశాడు. రవికుమార్, వంశీ చెరో వికెట్ తీశారు. ప్రతిగా ఐడియల్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్(కాకినాడ) జట్టు మూడు వికెట్లు కోల్పోయి 70 పరుగులే చేసి టోర్నీ నుంచి నిష్క్రమించింది. సూర్య చైతన్య 41 పరుగులు చేశాడు. యశ్వంత్ రెండు వికెట్లు తీశాడు.

పబ్లిక్ నోటీసు
(హెచ్చరిక)

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ **బోర అప్పారావు రెడ్డి @** అప్పారావు, S/o. (లేటు) బోర గురయ్య, # 1-52/1, పరదేశిపాలెం (గ్రామం), విశాఖ (రూరల్ మండలం), విశాఖపట్నం జిల్లా వాస్తవ్యులు, నా క్లయింటుకు పరదేశిపాలెం చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో అనువంశికంగా వ్యవసాయ భూములు దఖలు పడినవి. సదరు భూములకు అతను సంపూర్ణ హక్కుదారులు అనియు, అవి నా క్లయింటుకు, అతని తల్లిదండ్రులు [(లేటు) గురయ్య/అప్పయ్యమ్మ] నుండి మరియు తాత/ముత్తాతలు (రాశయ్య/నూకినాయుడు) నుండి వారసత్వేన దఖలు పడినదనియు, నాటి నుండి నేటి వరకు సదరు భూములలో నా క్లయింటు సంపూర్ణ హక్కు, అనుభవంలో ఉన్నారనియు, సదరు భూములుపై నా క్లయింటుకి తప్ప ఇతరులకు ఎవ్వరికీ ఎటువంటి హక్కులు, అనుభవంలో లేవని తెలియజేయుచున్నారు. **ఇది ఇలా ఉండగా,** కొందరు భూకబ్జాదారులు, నా క్లయింటు యొక్క తల్లిదండ్రులు మరియు తాత పేర్లును వాడుకుంటూ, ఆ పేర్లును దుర్వినియోగం చేస్తూ, సదరు భూములపై కన్నువేసి, అవి అమ్మి డబ్బులు చేసుకోవాలని, రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో /ఏజెంట్లతో చేతులు కలిపి, తప్పుడు పత్రాలతో, సదరు భూములను నా క్లయింటుకు తెలియకుండా దురాక్రమణ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. **కావున,** సదరు భూములపై, ఎవరైనా, ఎటువంటి లావాదేవీలు/ క్రయ విక్రయాలు/ ఎగ్రిమెంట్లు/ మార్టగేజ్‌లు వగైరా జరిపినా అవి చెల్లవని, నా క్లయింటును అవి ఎంత మాత్రము బంధింపజాలవని హెచ్చరిస్తూ యీ ప్రకటన ప్రచురించడమైనది.

సం/- **జి.ఎం.రెడ్డి, సీనియర్ న్యాయవాది,**
50-2-8/4, గాంధీనగర్,
నక్కవానిపాలెం,
విశాఖపట్నం - 530013
సెల్ : 9849113617,
మెయిల్ : gorusu1962@gmail.com
తేది : 12-02-2023

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Automobiles

VEHICLE FOR WANTED
- **Own Board Cars Petrol / Diseal** 5 Seats or 7 Seats కార్లు అద్దెకి కావలెను. Model : 2019 to 2023. ఫోన్ : 81436 64468 [V-775153]

Education
- వెటర్నరీ, ఫిషరీ, పౌల్ట్రీ, డైరీ, గోల్డ్ ఎప్రైజర్, ఆయుర్వేద, ఆక్యుపంక్చర్, ఫైర్ & సేఫ్టీ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్ : 99639 76632, www.bssve.in [V- 1727]

DISTANCE EDUCATION
- **One Sitting : BA, B.Com, B.Sc, MA,** M.Com, M.Sc, MBA, Dip, B.Tech, M.Tech, DMLT, X-RAY, ECG, Cordiology, Veturnery Operation Theater 100% Job. Ph : 91339 89995 [V- 775043]

HOME TUTIONS
- **S.S.Home Tutions LKG - PG SSC** / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3841]

Real Estate

BUILDING & CONSTRUCTIONS
- మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ళ బోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్ పుట్టి అన్నింటితో కలిపే. ఫోన్ : 97055 85003 [V-5628]

FLAT FOR SALE
- **2 Bed Room gated Community** Flat for Resale 1160 Sft, Near Canara Bank, Midhilapuri VUDA Colony Madhurawada. Ph : 88867 28753 [V-1741]
- **1080 Sft, New 2 BHK, N & S/F** Flats Behind Spencers Near 'D'Mart, Srinagar, Gajuwaka, for sale. Ready to occupy. Ph : 90102 77992 [V- 1725]
- **2 BHK 1000 Sft, Lift Car Parking.** 1 BHK 1000 Sft (700 + 300 Sft Open Area) W/F Recently Renovated @ MVP Colony. Ph : 91820 89704 [V- 10078]
- విశాఖసిటీ, పెందుర్తి పరిధిలో గ్రూప్‌హౌస్ Flats : 28 లక్షల నుండి (2BHK, Lift, Car Parking, Generetor, CC Cemeras) RERA అప్రూవ్డ్. 50 లక్షల నుండి ఇండిపెండెంట్ ఇల్లులు. బిల్డర్ : 99129 18899, 94905 04879 [V-1489]
- **Tagarapuvalasa : Ready to Occupy** 1050 Sft. 2BHK Flats Sale. No GST. 33 Lakhs Include Eminities. Peaceful & Healthy Location. RERA Approved. Ph : 98667 46418, 99898 61812 [V- 1724]
- **3 BHK East and West facing** flats on 5th floor for sale at Yendada. Semi furnished with all amenities Ready to occupy. 9010695599 and 9010694499 [WB-51733]

FLATS FOR SALE
THAGARAPUVALASA
Beside Anits College 1100 Sft., North / South Facing with all Amenities, Possession in 5 months
SBI HOME LOAN AVAILABLE
96664 67474, 91217 30989

FLATS FOR SALE
2 BHK DELUXE FLATS FOR SALE
ONLY WEST FACING
READY TO OCCUPY
P.M.PALEM, Last Bus Stop.
Ph: 9393 389 389

- **2BHK Deluxe Flat Semi Furnished 900 Sqft.** + 60Sqft Car Parking. E/F Ground Floor, Lift, DG and CCTV Available. 4 Years old at Madhura Nagar. Cont : 79787 17120, 94380 13227 [V-1473]
- **Two BHK, Two Balcony, Puja** Room and Fully Wood Work North Facing Flat for Sale in Pendurthi Behind Police Station 36 Lakhs. (Price Negotiable) Cell Nos: 8919282896, 9000927374. [HA-9202]
- **2 BHK, Flat, MVV Highway** Homes, Madhurawada, Next to NH 16. Contact: 8826452478. [WB-52961]
- **Madhurawada** 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781384]

FOR SALE
- **Highway Touch Land for sale.** VUDA Approved. Corner plot 328 sq. yd. Polipalle, Tagarapuvalasa, Vizag. Direct Owner 90228 27708 [WB-50240]
- **290 Sq.Yds Plot & House in EP** Colony in Vizag is for Sale. Genuine Buyers pl Contact : 09892983134 [WB-53402]

HOUSE FOR SALE
- **Duplex Villas For Sale** at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780425]
- 3 ఫ్లోర్ బిల్డింగ్, 167 చ॥గ॥ల ఇల్లు అమ్మకానికి కలదు.డోర్.నెం. 2-2-22, భద్రం పార్కు ఎదురుగా, సెక్టార్-6, ఎంవిపీ కాలనీ. Ph : 89856 89946 [V-776986]
- పెందుర్తి మారుతి షోరూం వెనుక, JCH - పాయిపురం లే అవుట్ 125గ॥ N/S/F లో & 167 గ॥ N/F లో సెల్లార్ + 2BHK క్రొత్త ఇల్లు & స్థలములు అమ్మకం. ఫోన్ : 98853 57879, 99854 49346 [V-2158]

LEASE / WANTED
- ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలములో 40,000 చ॥ అడుగుల బిల్డింగ్ గాజువాక మరియు కూర్మన్నపాలెం పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇవ్వుటకు ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు. 91210 01779 [V-10159]

LAND FOR SALE
- విశాఖపట్నం జిల్లా హనుమంతువాక జంక్షన్‌లో కమర్షియల్ ల్యాండ్ 639 చ॥గ॥, దేవపాత్రుని పాలెంలో 200 చ॥గ॥ల మరియు 330 చ॥గ॥ల ప్లాట్లు, మధురవాడలో 267 చ॥గ॥, నవరవిల్లిలో 2,180 చ॥గ॥. సంప్ర : 77024 90127 [V- 776979]
- విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

PLOTS FOR SALE
KOHINOOR HILLS, DTCP Layout, kothavalasa. Vizag. P. Nos. 172 & 173, Total 703 Sq. Yds. North, East & West 3 sides 40' Roads & 4th side park view. Direct owner deal, No Brokers. PRICE LESSER TO MARKET RATE.
6304080721

PLOT FOR SALE
Sujathanagar, Subadra gardens
248 sq.yds PLOT
with shed, Dr.No. 4-130/3/2, East : 28, South : 78.6, West : 27.6, North : 82.4
South 33 ft. Road, West 40 ft. Road
contact: 9848482728, 9346826838

VUDA PLOTS FOR SALE
GVMC Approved No. 1/2022 (VUDA)తో తగరపువలసలో సప్తగిరి థియేటర్ మరియు కళ్యాణ మండపంకు ఎదురుగా 167, 200 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకంనకు కలవు. మరియు 634 చ॥గ॥ల స్థలం డెవలప్‌మెంట్‌కు కలవు.
7396818349, 9849110580

PLOT FOR SALE
Sujathanagar, C1 Zone, near Satya Sai Baba Temple
155 sq.yds (28x50)
[G+2 Plan approved PLOT]
South facing, 20 ft. Road
9848482728, 9346826838

PLOT FOR SALE
- స్టీల్‌ప్లాంట్ - అచ్యుతాపురం రోడ్డులో అప్రూవ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. ఫోన్ : 63004 40267 [V- 776994]
- భోగాపురం NH-5 కి, 1/2 KM లో VMRDA, AP RERAతో "60x40" B.T రోడ్స్, బ్యాంక్ లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ఫోన్ : 99855 43479, 94943 71119 [V- 326]
- మధురవాడ శివశక్తినగర్ లే-అవుట్‌లో Plot No.63, 225 చ॥గ॥ (45x45) North / East Corner స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94403 43476, 94401 59702 [V- 775035]
- తగరపువలస హైవేను ఆనుకొని అవంతి కాలేజీకు 5 కి.మీ దూరంలో చిప్పాడ దివీస్ లేబరేటరీ పక్కన, ట్రినిటీ వ్యాలీ లేఅవుట్(లక్ష్మీవిలాస్ టౌన్‌షిప్)లో 201 Sqy. E/F (55x33') స్థలం అమ్మకానికి కలదు. జి.సుగుణావతి - 99081 38190 [V-10169]
- కె.కోటపాడు దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకొనేందుకు వీలుగా 30'' అ॥ల రోడ్ & ల్యాండ్ కన్వర్షన్‌తో ఇంటి స్థలం 2,00,000/-లకే మాత్రమే. ఫోన్ : 81797 35533 [V- 2412]
- విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]
- భూమాత నూతన వెంచర్స్ తగరపువలస, భోగాపురం, పైడిభీమవరం దగ్గర ప్లాట్లు అందుబాటుధరలో కలవు. ఫ్రీ సైటు విజిట్ కొరకు సంప్ర : M.K. రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భూమాత గ్రూప్. ఫోన్ : 99852 09038 [V- 1766]
- కొత్తవలసకి అతి చేరువలో గోల్డ్ స్టార్ ఐఐ, ఎల్‌కోట మెయిన్‌రోడ్డుకి సమీపంలో ఎర్రచందనం ప్లాంటేషన్‌తో ఫామ్ ల్యాండ్స్ అతి తక్కువ ధరలలో అమ్మకం. మంచి ఇన్వెస్ట్‌మెంట్. ఫోన్ : 88970 30313 [V- 10131]
- లంకెలపాలెం జంక్షన్ - గాజువాక రోడ్‌లో హైవే ఫేసింగ్‌లో 485 గజాలు (10 సెంట్లు) హోటల్స్, షాపింగ్ కాంప్లెక్స్ మొదలగు వాటికి కమర్షియల్ స్థలం అమ్మబడును. ఫోన్ : 70139 35467 [V- 10122]
- అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం పాములవాక పట్టాలమ్మగుడి దగ్గరలో 16 సెంట్లులో గల LVR కళ్యాణ మండపం సరసమైన ధరకు అమ్మకం. ✆ : 76589 38362 [R-4823]

SITE FOR SALE
PAKKA COMMERCIAL
236X208=5454 Sq.yards
BUDA-Approved E/F, E.40' B.T. Service Road and BOBBILI-PARVATHIPURAM Highway (Latchayyapeta) N&W. 40' B.T Roads, South Layout Site
Cont: 94406 08732

URGENT SALE
1. Plot for Sale @ Chandrampalem 400 Sq Yds (N/F) @ 50K
2. Land for Sale - Highway Facing (E/F) @ Near Nathavalasa Toll Plaza - 1.24 CT
3. 2 Floor Commercial Building @ Ramnagar, 196 Sq.Yds (Build Area 3800 Sft.)
Direct Parties Only
Call: 90301 53980

- నర్సీపట్నం - పెదబొడ్డేపల్లిలో మారుతీ సుజికి షోరూం వెనుక 8½ సెంట్లు స్థలం అమ్మబడును. (కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనుకూలం) ✆ : 76589 38362 [R-4822]
- విజయనగరం, నరవ, వెంకటేశ్వర టౌన్‌షిప్ DTCP లేఅవుట్‌లో 202 Sq.yds (N) మరియు సారిక సిరి గార్డెన్స్‌లో 200 Sq.yds (S) అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. Cont: 9666191957 [S-1156459]
- **195 Sq.yards North facing** Commercial Vuda Plot on 100 feet double road at Kommadi Junction Madhurawada. Ph: 9849688299 [HA-10098]
- **200sq.yards Plot for Sale in** sqy.no 177 LP No 38/39 at Parade sipalem in Madhurawada, Visakha patnam Contact :7893622095 [HA-9172]
- హైదరాబాద్, ఇబ్రహీంపట్నం-జనహర్ష డ్రీమ్ సిటీ- 1 & 2 లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793508]

కమర్షియల్ స్థలం అమ్మకం
- **MSME గ్రీన్ పార్క్ (Opp)** 3 య॥ల కమర్షియల్ స్థలం. S. కోట, బొద్దవరలో 900 య॥ JSW / MSME గ్రీన్ పార్క్ సైట్ (Opp), NH-516E కి ఆనుకొని 3 య॥ల డిజీఫామ్స్ కొబ్బరితోట 4 రోడ్లతో (రిసార్ట్స్, లే అవుట్, షాపింగ్ కా॥, కళ్యాణమండపం, పెట్రోల్ బంకులకు అనుకూలం) @ 10 CR PA నెగోషియబుల్ డైరెక్ట్ పార్టీ సంప్రదించండి. ఫోన్ : 87126 57272 [V- 1726]

WANTED SITES
- షీలానగర్ నుండి కూర్మన్నపాలెం వరకు డెవలప్‌మెంట్ సైట్స్ కావలెను. ఉడా & ప్రైవేట్ సైట్స్ క్లియర్ టైటిల్ కలిగియుండాలి. ఫోన్ : 81213 99496 [V- 2140]

Services

ASTROLOGY
- **ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ,** నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, అమర్‌కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్. ఫోన్ : 99666 66659, 94413 89808. www.icasindia.org [V- 7324]

BUSINESS OFFER
- **Invest in Trading with** small amount and get daily returns, 100% security. Ph: 8317689472 [H-787438]
- పర్మినెంట్ బిజినెస్ పార్ట్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

CHANGE OF NAME & DOB
I, No 15332532Y Rank Hav Name K Kumar Raju Pericharla 11 Engr Regt, C/o 99 APO Have Changed my name to **PERICHARLA KISHOR KUMAR RAJU** and Also change my Wife Name **SHAMILI PERICHARLA** to **PERICHARLA SHAMILI** and Also Change my Wife Date of Birth **04 Dec 1989** to **22 Jan 1991** Plz Note It.

CHANGE OF NAME
I, **IMADABATHUNI SIVAKALYANI,** Resident at Door No. 39-5-22/2, Beside Tennis court, Mauralinagar, Visakhaptnam 530007, A.P., do hereby declare that my name wrongly entered in my old passport as **IMMADABATUNI SIVAKALYANI** instead of **IMADABATHUNI SIVAKALYANI.** Hence I hereby confirm and declare my name **IMADABATHUNI SIVAKALYANI.** For all Purposes affidavit dated 07-02-2023

BUSINESS SERVICES
- **Wise Consultants Offers 100 +** Financial Products (Credit Cards, Investment), Mutual Funds, Real Estate, Professional, Analytical Advice on Primary / Secondary Deals Property Development Rent / Lease, Jobs. Call / Whatsapp : 89859 09777 [V- 2471]

CATERING SERVICES
- ప్రభు కుకింగ్ & కేటరింగ్స్ (స్థాపితం 1993) : మీ వివాహాది శుభకార్యములకు, ఇతర అన్ని రకముల ఫంక్షన్స్‌లకు వెజ్ & నాన్-వెజ్ క్యాటరింగ్ చేయబడును. N.Raju : ఫోన్ : 98663 45299, 90632 45299, YSR : 98493 05985 [V-1708]

GOLD LOANS
- **లోకేష్ గోల్డ్ లోన్స్ :-** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4060]

MARRIAGE SERVICE
- హిందువులలో అన్ని కులముల వారికి మొదట మరియు ద్వితీయ వివాహములు చూడబడును. స్వయంగా మేమే వచ్చి వధువు లేదా వరుడు యొక్క వివరములు తీసుకుంటాము. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్ : 89776 36485 [V- 10166]

OLD AGE HOME
- డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం- విశాఖ. ఫోన్ : 93921 74471 / 72 [V- 1734]
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775151]

SEPTIC TANK CLEAN
- లోవ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా క్లీన్ & పైప్ జామ్స్ క్లీన్ చేయబడును. ఫోన్ : 99122 86863, 82474 48219. [V-1730]
- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1729]

PEST CONTROL
- చెదల నివారణ, బొద్దింక, **German** Technology. 5 years Warranty. ఫోన్ : 86882 02678 [V- 776968]

Wanted
- **Wanted Female Bank Staff for operations** manager, Receptionist computer Operator, Digital marketing manager, Qlf : Degree, B.Tech, MBA, in any Stream Age : 19 to 25 Years, Sal : 15k to 20k Freshers can also apply & Wanted Tution Teacher for 4th Std. KID. FREE TRAINING & JOB, FREE FOOD & ACCOMMODITION. will be provide. Ph : 79977 85444 [V-776997]
- రామాటాకీస్ ఏరియా ఆఫీస్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ - 5 కావలెను. జీతం : 12వేలు - 15 వేలు బైక్ ఉన్నవారికి ప్రాధాన్యత. ఫోన్ : 81253 60910 [V- 776991]
- NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781802]
- **EXP. Principal, Physics, Chemistry,** Zoology Faculty & Marketing Pro's for Junior College Work Near Anakapalli dist. Ph : 72889 33555 [V-775044]
- **Construction & Consultants** కంపెనీలో పనిచేయుటకు (PA to MD) హౌస్ కీపింగ్ కావలెను. సాలరీ : అర్హత బట్టి. (Only Females). ఫోన్ : 97045 38022 [V-778123]
- **Wanted Salesman and supervisor** in Exclusive Furniture Showroom. Must able to speak Hindi, Telugu, English. contact : 77320 69345 [V- 10167]
- **Wanted Front Office Executive** Contact : Hotel Five Elements, waltair Main Road, Nr. Care Hospital. Ph : 63034 58812, 0891-6666116 [V- 609]
- **Wanted Dvriver :** ఫర్నిచర్ డెలివరి ఆటో నడుపుటకు డ్రైవర్ + హెల్పర్ కావలెను. ఫోన్ : 77320 69345 [V- 10168]
- **Office Asst. & Sales Engg /** Executive & Industrial Hydraulics Technician. Cont : 98486 06927 / 94926 46009 [V- 776993]
- **Wanted Warden for** Intermediate Boys Hostel at Dwarakanagar. Contact : 91009 64280 [V- 776974]
- **UPVC,** కిటికీలు టేకు కర్ర, మాములు కర్ర తలుపులు ద్వారబంధాలు తయారుచేసే వర్కర్స్ కావలెను. ఫోన్ : 83098 35958, 95050 33348 [V-776988]
- ఇంట్లో పనులు మరియు ఆఫీస్‌లో శుభ్రం పనులు చేయుటకు ఆడ పని మనిషి కావలెను. ఫోన్ : 94400 43100 [V- 10175]
- **Wanted pre-primary & primary (1 to 5th)** (E.M) Teachers. Sal : 10,000/- to 15,000/- Cont : Sri Gayatri Vidyanilayam, Behind RTC Depot, Maddilapalem. Ph : 92466 12798, 92467 42789 [V- 36451]
- **Wanted Female Subject Teachers** Telugu, HIndi, English, Maths, Social & Science, P.E.T for Clases 4th to 7th Std. Old Post Office, Cont : 95811 26947 [V-775100]
- **Q Path Labs Vsp. Bikers : Qlf : SSC, Exp** : 1-2Years, Medical Lab. Sal : 8,000/- to 10000/- + Driving Lecience & Two Wheeler Must. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775098]
- **Q Path Labs Vsp. Front Office Executives.** Qlf : Any Degree, Exp : 1-2Years. Hospital / Labs. Sal : 10000/- to 12000/-, Negotioble. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775096]
- **Q Path Labs Vsp. Required Marketing** Executives. Qlf : Any Degree, Exp : 1-2Years. Perferable in Medical Lab. Sal : 15000/- TA+DA. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775097]
- గోపాలపట్నం, మధురవాడలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ హౌస్‌కీపింగ్ కావలెను. జీతం: 15 వేలు వరకు. సంప్ర: 97057 67888, 97051 56333 [V-1731]
- విశాఖ జగదాంబ జంక్షన్ దగ్గరలో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగివున్న మేల్ స్టాఫ్ కావలెను. ఫోన్ : 90309 03331 [V-1733]
- **Wanted Grinders to work at** Bhel BHPV, Visakhapatnam on Contract basic. Ph : 88859 19141, 63052 24155, 90302 23864 [V-775045]
- లేడీస్ ట్రైలర్ కావలెను : విశాఖ NAD నందు నూతనంగా ప్రారంభిస్తున్న మా లేడీస్ బట్టల షాపు నందు సొంత మిషను కలిగిన వారు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఫోన్ : 70133 13086 [V-775042]
- విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్‌బాయ్స్ (M) కావలెను. జీతం : 7,000/- ఫోన్ : 92462 34599 [V- 2160]
- ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్‌వైవ్స్, Rtd., VRS, టీచర్స్ (M/F) కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V-2150]
- ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్ కలవు. సంప్ర : P.Sridevi - 94925 75803 [V- 2138]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ **J Group** కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్. Qualification: 10th, Inter, Degree. ఫోన్: 96666 10433. [HA-741]
- **Wanted Sales Person, Store** Manager Whole Sale Shop, Poorna Market. Ph : 99669 66099, 77604 29989 [V- 10165]
- **Wanted Marketing Executive Exp. 5** Years & Office Boys, Driver Exp. 7 Years Receptionist cum Accountant Office : Near Jagadamba. Ph : 90323 25999 [V- 10123]
- విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]
- **Wanted Business Partner World** History Talent Museum Readymade Ladies&Gents All Variety Wholesale& Retail. email:deepmasterdesigner@gmail.com www.limcarecordmasterdesigner.business.site Ph: 7989454278, 8886465566 [H-792828]
- త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888. [H-786834]
- వెంటనే కావలెను. మేనేజర్లు - 2, PRO-1, పర్సనల్ అసిస్టెంట్స్ -2, డ్రైవర్లు -2, వంట మనిషి-2 (M-1, F-1), పని మనుషులు -2 ✆ : 76800 32459 [R-4998]



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.